01ATP07F_01ATP07F.qxd 07-01-2024 PM 11:48 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 08 జనవరి 2024 పేజీలు : 04


# పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ ఉండాలి : జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, హాజరైన వివిధ శాఖల అధికారులు

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 07, ప్రభాతవార్త ప్రతినిధి:**
కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించి జిల్లాలో ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా జరిగే విధంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని శ్రీసత్యసాయి జిఆల్ల కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 9,10 తేదీలలో విజయవాడలోని నోవాటెల్ హోటల్ నందు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్‌పిలతో ఎన్నికల నిర్వహణకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న నేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లాలోని నియోజకవర్గ, సహాయ ఎన్నికల అధికారులు, ఆయా పోలింగ్ స్టేషన్ల వారీగా ఉన్న వసతులు ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం రాబోయే సార్వత్రిక ఎన్నికల సందర్భంగా 1 పార్లమెంట్, 6 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ముందస్తు ఏర్పాట్లపై సమగ్ర సమాచారాన్ని సంబంధిత అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తొలుత సబ్ కలెక్టర్ అపూర్వ భరత్, ఎన్ఫోర్స్‌మెంట్ సూరింటెండెంట్ రవికుమార్, డిఆర్‌ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, ధర్మవరం ఆర్‌డిఓరమేష్ రెడ్డి, ఆర్‌డిఓ సన్ని వంశీకృష్ణ, ఆయా ఎఇఆర్‌ఓలతో వివిధ అంశాలపై సమీక్షించారు. జిల్లా నుండితనతో పాటు జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి కూడా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే సమీక్షా సమావశ్రంకు హాజరవుతున్నట్లు తెలియజేశారు. అందువల్ల ఓటరు జాబితా వివరాలు, పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, ఎన్నికల నిర్వహణ, అధికారులు, ఇతర సిబ్బంది నియామకాలు, కొరత, స్వీప్ ప్రక్రియ, ఓటర్ జాబితాలో స్వీకరించిన ఫిర్యాదులు, వాటి పరిష్కారాల వివరాలు, పెండింగ్ సమస్యలు, ఈవిఎం గోదాముల ఏర్పాటు, పోస్టల్ బ్యాలెట్, కౌంటింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్‌కేంద్రాలలో వసతలు కల్పన ఎన్నికల ప్రక్రియలో ప్రావిణ్య శిక్షకుల కార్యకలాపాల వివరాలు, ఓటరు నమోదు మరియు తొలగింపులు, జాబితాలో మార్పులకు సంబంధించిన వివరాలు, ముఖ్యంగా ఓటు జాబితాలోని వ్యత్యాసాలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, పోలీస్ శాఖకు సంబంధించి 2014, 2019లో తీసుకున్నచర్యలు అలాగే జిల్లాలో జరిగిన సంఘటనల వివరాలను సమగ్రంగా నివేదిక రూపంలో వెంటనే అందజేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలో గత ఎన్నికల నిర్వహణ సమయంలో పోలీస్ శాఖ ద్వారా సీజ్‌చేసిన లిక్కర్, డబ్బు, డ్రగ్స్‌ల వివరాలు తదితర విషయాలపై నివేదికలను సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ మైనుద్దీన్, ఆయా మండలాలకు చెందిన ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్లు పాల్గొన్నారు.

# సర్వేల ఫలితం..పెద్దారెడ్డికే పట్టం..!

❖ వినయంతో ఒదిగి...ఆదరణతో ఎదిగి..! ❖ ప్రత్యర్థి బలహీనతలే తమ బలంగా ముందుకు..! ❖ గంపగుత్త ఓట్లపై గురి..!



**తాడిపత్రి,జనవరి7,ప్రభాతవార్త**
ప్రజా సంక్షేమ యాత్రల పేరుతో గడప గడపకు తిరుగుతూ ప్రజల మధ్యనే ఉంటున్న తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికే మరోసారి పట్టం కట్టే యోచనలో ఓటర్లున్నారని సర్వే ఫలితాలు చెబుతున్నట్లు తెలుస్తోంది. చిన్నా, పెద్దా తేడా లేకుండా అందరినీ 'అన్నా' అంటూ ఆప్యాయంగా పలకించే పెద్దారెడ్డి పిలుపుతో ప్రజలు ఫిదా అవుతున్నారు. నియోజకవర్గ ప్రజలతో వినయంగా ఒదిగి ఉంటూ వారి ఆదరణతో ఎదుగుతున్న తనకు తాడిపత్రి ప్రజానీకం మరోసారి పట్టం కడతారనే ఆశాభావంతో ఆయన ముందుకు సాగుతున్నారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులు, సామాజిక వర్గాలు, ప్రజా సంబంధాలు, ప్రత్యర్థుల బలహీనతలు వంటి సమీకరణాలతో గంపగుత్త ఓట్లపై గురి పెట్టడంతో మరోసారి పెద్దారెడ్డి తాడిపత్రిని చేజిక్కించుకోనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే మరో ప్రత్యామ్నాయం వైపు అధిష్టానం దృష్టి సారించలేదనే వాదనలు వినిపిస్తున్నాయి.

**: ఆధిక్యత తగ్గినా..అధికారం కేతిరెడ్డిదే..!**
తాడిపత్రి నియోజకవర్గానికి 16వ ఎమ్మెల్యే అభ్యర్థిగా రానున్న శాసన సభ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్న కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఇవి రెండోసారి ఎన్నికలు. గత ఎన్నికల్లో 7,511 ఓట్ల ఆధిక్యతతో బలమైన వర్గమున్న జేసీ అస్మిత్‌రెడ్డిపై గెలిచిన విషయం విదితమే. కొంత ప్రభుత్వ వ్యతిరేకత, క్రియాశీలక కార్యకర్తల అసంతృప్తి, ఆయా మండలాల్లోని ద్వితీయ శ్రేణి నాయకుల ప్రవర్తన తీరుతో ఆధిక్యత తగ్గినా గెలుపు మాత్రం పెద్దారెడ్డిదే అంటూ పలు సర్వేలు తేల్చడంతో ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దారెడ్డికే బరిలో నిలిచే అవకాశం కల్పించినట్లు తెలుస్తోంది. ప్రత్యర్థుల బలహీనతలే పెద్దారెడ్డికి మరింత బలంగా మారనున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. నిత్యం వివాదాల్లో ఉంటూ తమ వ్యక్తిగత ప్రతిష్టను పెంచుకునే ప్రయత్నం చేస్తూ అటు వారి పార్టీ కార్యకర్తలు, నాయకులను, ఇటు అధికారులు, ప్రజలను అసహనానికి గురిచేస్తున్న ప్రత్యర్థుల తీరు పెద్దారెడ్డికి

మిగతా 4 లో...

# గుంతకల్లులో పిజెఆర్ మకాం..

- నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్న వైనం..- వేడందుకున్న రాజకీయం.. ఊపందుకున్న పిజెఆర్



పూజలు నిర్వహింప చేస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి



స్వామిని దర్శించుకుని వస్తున్న పెరుమాళ్ల జీవానందరెడ్డి

**అనంతపురం, జనవరి 7 ప్రభాతవార్త బ్యూరో**
గుంతకల్లు నియోజకవర్గం పిజెఆర్ సోషల్ సర్వీసెస్‌ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి ఆదివారం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి సన్నిధిలో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలందరూ సంతోసంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుంతకల్లు పట్టణంలోని శాంతినగర్‌లో జీవానందరెడ్డి తన నూతన గృహప్రవేశాన్ని వేద పండితులచే వేద మంత్రాల పండితుల ఆశీర్వచనంతో ప్రారంభించారు. నూతన సంవత్సర పిజెఆర్ ట్రస్టు పిజెఆర్ ట్రస్టు క్యాలెండర్‌లను ఆవిష్కరించారు.

గుంతకల్లులో పిజెఆర్ మఖాం వల్ల రాజకీయ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. పెరుమాళ్ల జీవానందరెడ్డి మాట్లాడుతూ.. పిజెఆర్ ట్రస్టు సభ్యులకి నా అభి మానులందరికీ అందుబాటులో ఉండాలని ఇక్కడ నూతన సంవత్సరంలో నూతన గృహ ప్రవేశం చేశారన్నారు. మహాపుణ్యక్షేత్రం శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని గృహప్రవేశం ప్రారంభించి 2024 నూతన సంవత్సర పిజెఆర్ ట్రస్టు క్యాలెండర్లను ఆవిష్కరించడంచాలా ఆనందకరంగా ఉందని ఆనందం వ్యక్తం చేస్తూ తెలుగు రా ష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీ నెట్టికంటి స్వామి వారిని దర్శించుకున్నామన్నారు. నారా చంద్ర బాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. బాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పిజెఆర్ ట్రస్టు క్యాలెండర్లలో మొదట హిందూ ముస్లిం క్రిస్టియన్‌స్వాములు మధ్యలో క్యాలెండర్ తరువాత పిజెఆర్ ట్రస్టు సేవా కార్యక్రమాలతోపాటు తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా క్యాలెండర్లు పంపిణీ చేస్తామన్నారు. రేపటి నుంచి తెలుగుదేశ పార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సహాయకులు క్యాలెండర్లని పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పిజెఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత జగన్‌దే..!



చేతులెత్తి ఐకమత్యాన్ని చాటుతున్న నాయకులు

- ❖ సామాజిక సమానత్వంతోనే శాంతి సామరస్యాలు ఉంటాయని నమ్మిన గొప్ప వ్యక్తి వై.ఎస్.జగన్
- ❖ రాజ్యంగ నిర్మాత అంబేద్కర్, సామాజిక ఉద్యమకారులు జ్యోతిరావు పూలేకు వారసుడు జగన్
- ❖ ఉరవకొండలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభలో వక్తలు
- ❖ జరుగబోయేది కురుక్షేత్ర సంగ్రామం.. పేదలకు పెత్తందారులకు మధ్యే ఈ ఎన్నికల్లో పోటీ
- ❖ నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వేలాదిగా తరలివచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు
- ❖ హాజరుకాని మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉషశ్రీ చరణ్, ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా

**ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త**
సామాజిక సమానత్వంతోనే శాంతి, సామరస్యాలు వెల్లివిరుస్తాయని నమ్మిన వ్యక్తి కాబట్టే గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని ప్రాధానత్యను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బీసీ, ఎస్టీ, ఎస్టీ, మైనార్టీలకు ఇచ్చారని వక్తలు కొనియాడారు. నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో ఆదివారం మధ్యాన్నం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సామాజిక సాధికార బస్సు యాత్ర, బహిరంగ సభలు మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగాయి. స్థానిక పాత బస్టాండ్ ఆవరణంలో జరిగిన బహిరంగ సభకు కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్, అనంతపురం పార్లమెంటు సభ్యులు తలారి రంగయ్య, మాజీ మంత్రి శంకర్‌నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ, ఉర్దూ అకాడమీ ఛైర్మెన్ నదీమ్ అహమ్మద్, పార్టీ నియోజకవర్గ పరిశీలకులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జెడ్పీ ఛైర్మెన్ బోయ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మెన్ లిఖిత, యాదవ, రజక కార్పొరేషన్ల ఛైర్మెన్లు హరీష్‌యాదవ్, మీసాల రంగన్న, టీటీడీ బోర్డు సభ్యులు అశ్వర్థనాయక్, అనంతపురం నగర మేయర్ వసీం, ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ మాల్యవంతం మంజుల, వక్ఫ్ బోర్డు జిల్లా ఛైర్మెన్ రిజ్వాన్, వైసీపీ యువజన విభాగం జోనల్ ఛైర్మెన్ వై.ప్రణయ్‌రెడ్డి తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత



సామాజిక సాధికార బస్సు యాత్ర ర్యాలీ

మిగతా 4 లో...

# వైసిపి పాలనలో రద్దయిన అభివృద్ధి పనులను తిరిగి గెలిచి సాధిస్తా

తన హామీలను నెరవేర్చకపోతే 2029లో ఓట్లు అడగను - 80 శాతం వైసిపి వారు టచ్‌లో ఉన్నారు

- అందరూ కోరుకునే నేను అందరివాడిని : గోనుగుంట్ల సూర్యనారాయణ



మాట్లాడుతున్న గోనుగుంట్ల సూర్యనారాయణ

**ధర్మవరం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త**
గత తెలుగు దేశం పాలనలో మంజూరై తరువాత వచ్చిన వైసిపి నాయకుల కుట్రలకు రద్దయిన పలు అభివృద్ధి పనులను తిరిగి ఈ ఎన్నికల్లో గెలిచి సాధిస్తానని మాజీ ఎంఎల్‌ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ హామీ ఇచ్చారు. ఆదివారం తన కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ధర్మవరం నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపి సస్యశ్యామలం చేసేందుకు చిత్రావతి నుండి సాగునీటి సరఫరా పథకంతో పాటు మెగా చేనేత క్లష్టర్, సోలార్ ప్రాజెక్టు, మెడికల్ కళాశాల తదితర అభివృద్ధి పనులను నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మెప్పించి మంజూరు చేయించానని తెలిపారు. అందులో పలు పనులకు నిధులు కూడా మంజూరై టెండర్లు కూడా ఖరారైనప్పటికీ స్థానిక ఎంఎల్‌ఎ కుయుక్తులతో వాటిని రద్దుచేయించారని ఆయన వాపోయారు. ఈ సారి ఎన్నికల్లో తనతో పాటు తెలుగు దేశం ప్రభుత్వం అధికారం చేపడుతుందని, రద్దయిన పనులను తిరిగి సాధించి తీరుతానని ఆయన బరోసా ఇచ్చారు. ఈ హామీలను నెరవేర్చకపోతే 2029 ఎన్నికల్లో తాను ఓట్లను అడగబోనని ఆయన తేల్చిచెప్పారు.

ధర్మవరం చెరువును నింపేందుకు హంద్రీ-నీవా కాలువ అనుకూలంగా లేదని, ఈ కాలువకు 1500 క్యూసెక్కుల నీటిని వదిలితే ఇక్కడకు వచ్చేసరికి కేవలం 600 క్యూసెక్కులు మాత్రమే చేరుతున్నాయని ఆయన తెలిపారు. దీంతో ధర్మవరం చెరువు నిండడానికి మూడు నెలలు పడుతోందని తెలిపారు. గండికోట రిజర్వాయర్ నుండి ఇప్పటికే చిత్రావతి బ్యాలన్సింగ్ రిజర్వాయర్‌కు నీటిని పంపింగ్ చేస్తున్నారని, అక్కడ నుండి యోగివేమన డ్యాంకు 30 నుండి 40 టిఎంసిల నీటిని పంపింగ్ చేసే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే తవ్విన కాలువద్వారా చిత్తూరుకు 30 టిఎంసిలతో పాటు 10 టిఎంసిల నీటిని ధర్మవరం, కదిరి, పుట్టపర్తి, రాప్తాడు నియోజకవర్గాలకు సులభంగా సరఫరా చేయవచ్చని ఆయన తెలిపారు. హంద్రీ-నీవా కాలువకు ప్రత్యామ్నాయంగా తాను రూపొందించిన ఈ పథకాన్ని నాటి ముఖ్యమంత్రికి వివరించడంతో ఆయన సంతృప్తి చెంది రూ.2800 కోట్లు మంజూరు చేశారని, మొదటి విడతగా యోగివేమనకు నీటి తరలింపుకు రూ.1500 కోట్లు మంజూరు చేయడంతో టెండర్లు కూడా పూర్తయ్యాయని ఆయన తెలిపారు. తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం అనాలోచితంగా స్థానిక ఎంఎల్‌ఎ కేతిరెడ్డి చెప్పుడుమాటలు విని ఈ పథకాన్ని రద్దుచేసిందని విమర్శించారు. కమీషన్ల కోసం నీటి వసతిలేని జిల్లేడుబండ ప్రాజెక్టును నిర్మిస్తున్నట్లు ఆయన వాపోయారు. బత్తలపల్లి, ముదిగుబ్బ, ధర్మవరం రూరల్ మండలాల్లో వ్యవసాయానికి అనువుగాలేని భూముల్లో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తే రైతులను ఆర్థికంగా ఆదుకోవచ్చన్న తలంపుతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును ఒప్పించి సోలార్ ప్రాజెక్టును మంజూరు చేయించానని తెలిపారు. ఇందుకోసం 15,000 ఎకరాల భూ సేకరణ కూడా చేశామన్నారు. ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలు ముందుకు వచ్చాయని, ఈ ప్రాజెక్టు ద్వారా 3 వేల నుండి 4 వేల మెగా వ్యాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చన్నారు. దీని ద్వారా భూములు ఇచ్చిన రైతులకు ప్రతి సంవత్సరమూ ఎకరాకు రూ.30వేలు ఆదాయం లభిస్తుందన్నారు. ఐదు ఎకరాల భూమి ఇచ్చిన రైతులకు కంపెనీలో ఒక ఉద్యోగం కూడా

మిగతా 3 లో...

# హ్యాండ్‌లూమ్స్‌ను కాపాడు కోకపోతే ధర్మవరం చేనేత పరిశ్రమకు మనుగడే లేదు

**ధర్మవరం, జనవరి 7 ప్రభాతవార్త**
ధర్మవరం పట్టణానికి హ్యాండ్‌లూమ్స్ లాంటి పరిశ్రమ గుండె లాంటిదని వాటిని కాపాడుకోకుంటే ఇక ధర్మవరానికి మనుగడే ఉండదని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరం చీరలు అంటే ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని కానీ అది రోజు రోజుకు మసకబారుతోందని శ్రీరామ్ అన్నారు. నాలుగవ రోజు పాదయాత్రలో భాగంగా ఆయన పలు కాలనీల్లో విస్తృతంగా పర్యటించారు. 9వ వార్డు శ్రీకన్యకా పరమేశ్వరి దేవస్థానం నుంచి, దిగువ గేరి, బడేసాహెబ్ వీధి, బోయ వీధి, మార్కెట్ వీధి, దర్గా వీధి, లోనికోట, యాదవ వీధి, 16వ వార్డు వరలక్ష్మి థియేటర్ వరకు పాదయాత్ర సాగింది. మొత్తం 8 వార్డులలో పాదయాత్ర జోరుగా సాగింది అన్ని కాలనీల్లోనూ శ్రీరామ్‌కు ఘన స్వాగతం లభించింది. స్థానిక కార్యకర్తలే కాకుండా ప్రజలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీరామ్‌కు స్వాగతం పలికారు. ముఖ్యంగా కాలనీలో రేషన్ కార్డులు, పింఛన్లు, ఇంటి పట్టాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యల గురించి శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. ఓవైపు బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తూనే మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ శ్రీరామ్ ముందుకు సాగారు. మార్గ మధ్యలో చేనేత కార్మికులతో శ్రీరామ్ సమావేశమయ్యారు. ముడి సరుకుల ధరలు పెరిగిపోవడం వలన చీరలు నేసినప్పటికీ గిట్టు బాటు ధర లేకుండా పోయిందన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ.. నేత కార్మికులకు తె లుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో అనేక సబ్సిడిలు ఉండేవని, కానీ ఇప్పుడు ఎక్కడా అలాంటి పరిస్థితి కనిపించడం లేదన్నారు.

**ధర్మవరం ప్రజలు శ్రీరామ్‌కు అండగా ఉంటారు.. పార్థసారథి**
పరిటాల శ్రీరామ్ చేపట్టిన పాదయాత్రలో నాలుగవ రోజు హిందూపురం పార్లమెంట్ అధ్యక్షుడు పార్థసారధి పాల్గొన్నారు. శ్రీరామ్‌తోపాటు కాలనీలలో ఆయన కూడా పాదయాత్ర నిర్వహించారు. చేనేత కార్మికులతో శ్రీరామ్ సమావేశమైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత కార్మికులకు మొదటి నుంచి అండగా ఉండేది తెలుగుదేశం పార్టీనేనని ఆయన అన్నారు. శ్రీరామ్ చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో చింతపులుసు పెద్దన్న, అంబటి సనత్‌కుమార్, అనంతయ్య, కమతం క ఆటమయ్య, కత్తుల బాబ్జి, పురుషోత్తంగౌడ్, కేసిగాళ్ల శ్రీనివాసులు, పరిచే సుధాకర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పాదయాత్ర నిర్వహిస్తున్న పరిటాల శ్రీరామ్

# ఎస్మా జీఓ కాపీలను దగ్ధం చేసిన అంగన్‌వాడీలు..!

- ఆందోళనకారులను అడ్డుకునేందుకు పోలీసుల విఫలయత్నం
- సీఐటీయూ నాయకుడిని అరెస్టుచేసి తరలిస్తుండగా అడ్డుకొని ఆందోళన





ఎస్మా జీఓ కాపీలను దగ్ధం చేస్తున్న అంగన్‌వాడీలను అడ్డుకొంటున్న పోలీసులు

**ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త**
అంగన్‌వాడీలు ఆదివారం ఉరవకొండ పట్టణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగించిన ఎస్మాకు సబంధించి జారీ చేసిన జీఓ ప్రతులను దగ్ధం చేశారు. వేతనాలు పెంచాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు రాష్ట్ర వ్యాప్తంగా గత 27 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తుండగా అంగన్‌వాడీలను అత్యవసర సేవల కిందకు తీసుకొస్తూ ప్రభుత్వం 6 నెలలపాటు సమ్మెలు, ఆందోళనలను నిషేదించి వెంటనే విధుల్లో చేరాలని ఎస్మా ప్రయోగించిన విషయం తెలిసిందే. ఈక్రమంలో సీఐటీయూ నాయకులు రంగారెడ్డి ఆధ్వర్యంలో ఉదయం అంగన్‌వాడీలు తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రధాన రోడ్డులో ఎస్మా జీఓ కాపీలను దగ్ధం చేశారు. ఈ క్రమంలోనే అక్కడికి చేరుకున్న యుపీఎస్ సీఐ తిమ్మయ్య సిబ్బంది ఇలాంటివి చేయడానికి మీకు అనుమతులు లేవంటూ అంగన్‌వాడీల చేతిలోంచి జీఓ కాపీలను బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నించగా కొద్దిసేపు అక్కడ అంగన్‌వాడీలు, పోలీసులకు మధ్య వాగ్వాదం పెనుగులాట చోటు చేసుకుంది. ఈక్రమంలో సీఐటీయూ నాయకులు రంగారెడ్డిను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించేందుకు యత్నించగా అంగన్‌వాడీలు పోలీసు జీపుకు అడ్డుపడి ఆందోళన కొనసాగించారు. దీంతో అక్కడ ఉద్రికత్త చోటు చేసుకొంది. పోలీసుల జులుం నశించాలంటూ అంగన్‌వాడీలు పెద్దఎత్తున నినాదాలు చేయగా పోలీసులు వారిని రోడ్డుపై నుండి సమ్మె శిబిరానికి పంపించి వేశారు.

## పూలకుంటలో గడపగడపకు



దీపికకు స్వాగతం పలుకుతున్న దృశ్యం

**హిందూపురం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త**

హిందూపురం రూరల్ పూలకుంట గ్రామంలో ఆదివారం హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా పథకాల అమలు తీరులో ఏమైనా సమస్యలు వున్నాయా అంటూ ఆరా తీశారు. ప్రజలు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గడపగడపకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని పథకాల అమలు పారదర్శకంగా లబ్దిదారులకు చేరడం కోసం ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను తీసుకరావడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూలేని విధంగా వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా అందచేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మార్కెట్‌యార్డువైస్‌చైర్మన్ మహేంద్రనాథ్‌రెడ్డి, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీరంగనాథస్వామి కళ్యాణం

**హిందూపురం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త**



హిందూపురం పట్టణంలోని శ్రీకన్యకాపరమేశ్వరి దేవాలయంలో ధనుర్మాసం పురస్కరించుకుని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి కళ్యాణోత్సవం ఆదివారం అంగరంగవైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం వేదపండితులు భక్తుల నడుమ స్వామివారికి కళ్యాణం నిర్వహించారు. కళ్యాణంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆదివారం కూడా అంగన్‌వాడీల నిరసన



నిరసన చేస్తున్న అంగన్‌వాడీలు

**అగళి, జనవరి 7 ప్రభాతవార్త**

గత 25 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు తమ సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాల్లో నిరసనలు వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం మాత్రం పట్టించు కోవడం లేదు. చివరికి రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా ప్రయోగిస్తామని జీవో జారీ చేసినా కూడా ఆదివారం రోజు కూడా అంగన్‌వాడీలు సమస్యల పరిష్కారం కోసం చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారయ్యారని అంగన్‌వాడీలు ఆవేదన వ్యక్తం చేశారు.

## పోలీసుల అదుపులో మాజీ నక్సలైట్లు

**పావగడ, జనవరి 7 ప్రభాతవార్త**



పోలీసుల అదుపులో మాజీ నక్సలైట్లు



పావగడ తాలూకాలో 2005 ఫిబ్రవరి 10న వెంకటలక్ష్మమ్మనవాళ్లి (ఎగువపల్లి)లో ప్రభుత్వ పాఠశాలలోని పోలీస్ క్యాంప్‌పై నక్సలైట్లు దాడి చేసి ఏడు మంది పోలీసులను హతమార్చిన సంఘటన అప్పట్లో రాష్ట్రాన్ని వణికింపజేసిన సంఘటన విధితమే. ఆ సంఘటనకు సంబంధించిన వారిని ఆదివారం కర్ణాటక పోలీసులు గ్రామానికి చెందిన నాగరాజు, తల్లి మడుగు గ్రామానికి చెందిన రామ్మోహన్, ఓబులేసు, కె.యన్.పాళ్యానికి చెందిన అంజి, కోనాపురం గ్రామానికి చెందిన పద్మక్క ప్రస్తుతం (ధర్మవరం పట్టణ సమీపంలోని కేతిరెడ్డి కాలనీలో నివసిస్తున్నట్లు సమాచారం) వీరిని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

## ఎస్మా ప్రయోగం పట్ల ఎస్‌టియు ఖండన



సమ్మెశిబిరంలో మాట్లాడుతున్న ఎస్‌టియు నాయకులు కోనంకి చంద్రశేఖర్

**పుట్టపర్తి, జనవరి 07, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం చిరుద్యోగులైన అంగన్‌వాడీపై ఎస్మాను ప్రయోగించడాన్ని తీ వ్రంగా ఖండిస్తున్నట్లు ఎస్‌టియు నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం చిరుద్యోగులని కూడా చూడకుండా ఎస్మా ప్రయోగించడం పిచ్చుకపై బ్రహ్మాస్త్రం ప్రయోగించినట్లు ఉందని ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోనంకి చంద్రశేఖర్ విమర్శించారు. 27వ రోజున వారి సమ్మెకు మద్దతుగా అంగన్‌వాడీ ఉద్యోగులకు న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించి, వారి సమ్మెను విరమింపజేయాల్సిన ప్రభుత్వం వారిని బెదిరించి దారిలోకి తెచ్చుకోవాలని చూస్తోందని ఇది ఏమాత్రం మంచిపద్ధతి కాదన్నారు. ఈ ఉద్యమానికి రూ.2 వేల విరాళాన్ని ఎస్‌టియు తరఫున అందిస్తున్నట్లు తెలిపారు.

## సూర్యసేవా సమితి నూతన కమిటి ఎన్నిక



ఎన్నికైన కమిటి సభ్యులు

**రాయదుర్గం, జనవరి 07 ప్రభాతవార్త:**

పట్టణంలోని సూర్యసేవా సమితి ఆధ్వర్యంలలో నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా సి.మల్లికార్జున, సెక్రటరి ఎస్.సురేష్, వైస్ ప్రసిడెంట్ గౌని లక్ష్మిరెడ్డి, జాయింట్ సెక్రటరి కె.మల్లారెడ్డి, ట్రైజరర్ జి.మహేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14సంవత్సరాలుగా సూర్యసేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని, ఈ సంవత్సరం కూడా అదనంగా సేవా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాయి శేఖర్, మేకల శ్రీనివాసులు, మామిడి తిప్పేస్వామి, డాక్టర్ షబ్బీర్, మురళి, ఫణేంద్రకుమార్, కెవి.శ్రీనివాసులు, హరిక్రిష్ణ, వన్నూరుస్వామి, నిషార్‌బి, ఎన్.నరసింహ, ప్రభాకర్, అస్లాం గోల్డ్ ఇస్మాయిల్, ఉబేదుల్లా పాల్గొన్నారు.

## జగన్‌ను ఎదుర్కోలేక కుటుంబంలో చిచ్చు పెడుతున్నారు..!

-సామాజిక సాధికార బస్సు యాత్రలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



బహిరంగ సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజాధరణ కల్గిన గొప్ప నాయకుడు కాబట్టే ఆయన్ను నేరుగా ఎదుర్కొనే దమ్ములేక ప్రతిపక్ష పార్టీలు ఆయన కుటుంబంలో చిచ్చు పెట్టి లబ్ది పొందాలని చూస్తున్నాయని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. ఉరవకొండ పట్టణంలోని పాత బస్టాండ్ ఆవరణంలో ఆదివారం సాయంత్రం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సమాజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలంటే సామాజిక సమానత్వం ఉండాలని భావించి సీయం జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 25 మందితో క్యాబినెట్ ఏర్పాటు చేస్తే అందులో 17 మందిని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకే అవకాశం కల్పించారన్నారు. జగన్ అభినవ అంబేద్కర్, జ్యోతిరావు పూలేగా నిలుస్తున్నారని కొనియాడారు. పేదలు పెత్తందారుల ముందు అడుక్కునే పరిస్థితులను దూరం చేసి నేడు అందరూ తలెత్తుకొని జీవించే గౌరవప్రదమైన స్థానం కల్పించారన్నారు. మరో రెండు నెలల్లో రాష్ట్రంలో కురుక్షేత్ర యుద్ధం జరుగబోతోందని ఇది పేదలకు, పెత్తందారుల మధ్య జరిగే పోటీ అన్నారు. ఎన్నికల్లో జగన్‌ను ఎలాగైనా గద్దె దించాలన్న ఉద్దేశంతో పెత్తందారులందరూ ఒక్కటవుతున్నారన్నారు.

## అచ్చంన్నాయుడను కలసిన పెదరాసు

**బుక్కపట్నంరూరల్,డిసెంబర్ 07, ప్రభాతవార్త**



అచ్చంన్నాయుడుకు పుష్పగుచ్చం అందిస్తున్న పెదరాసు సుబ్రమణ్యం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెదేపా అధ్యక్షులు అచ్చం న్నాయుడును ఆదర్శ విద్యానంన్దలఅధినేత పెదరాసు సుబ్రమణ్యం, హిందూపురం పార్ల మెంట్ ఉపాధ్యక్షులు దండు ఓబులేసుతో కలసి శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాళిలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా అచ్చంన్నాయుడుతో వారు మాట్లాడుతూ, డిసెంబర్ 24,2023లో కాపు ఐక్యదస్సు నిర్వహించామని, రాష్ట్ర వ్యాప్తంగా కాపు జెఏసి నాయకులు పాల్గొని పెదరాసుకు టికెట్ కేటాయిస్తే తమ సర్వశక్తులు ఒడ్డి గెలిపిస్తామని మాట ఇచ్చినట్లు తెలియజేశామన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో కాపు (బలిజ) సామాజికి వర్గానికిచెందిన తనకు టికెట్ కేటాయించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుంటూరుకు చెందిన లక్ష్మినారాయణ చౌదరి, విశాఖ పట్నంకు చెందిన అడ్వకేట్ కిరణ్, బండమీద ఈశ్వరప్ప రాయల్ పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

-ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, సీఐ తిమ్మయ్య



గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీఐ తిమ్మయ్య, 2డి ఎకో పరీక్షలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

**ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త**

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, ధర్మవరానికి చెందిన ఆత్మీయ ట్రస్టు ఆధ్వర్యంలో అనంతపురానికి చెందిన మార్కు గుండె ఆసుపత్రి సౌజన్యంతో పట్టణంలోని ఎస్.కె.ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స ్పందన కనిపించింది. వైద్య శిబిరాన్ని ఉదయం మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, యుపీఎస్ సీఐ యం.తిమ్మయ్యలు ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. వైద్య శిబిరంలో వివిధ గుండె సంబంధ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ఈసీజీ, 2డి ఎకో, బ్లడ్, షుగర్, బీపీ తదితర వైద్య పరీక్షలను నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ సామాజానికి ఉపయోగపడాలన్న ఉద్దేశంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందించదగ్గ విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వజ్రకరూరు ఎంఈఓ ఎర్రిస్వామి, ఎస్.కె.ఉన్నత పాఠశాల హెచ్ఎం వీరన్న, ఆత్మీయ ట్రస్టు ఛైర్మెన్, యుటీఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా సహాధ్యక్షులు రామప్పచౌదరి, జిల్లా గౌరవాధ్యక్షులు రమణయ్య, జిల్లా కోశాధికారి రాఘవ, ప్రధాన కార్యదర్శి లింగమయ్య, సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, అనీల్, మార్కు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, నరేష్, మేనేజర్ వెంకటేష్, యుటీఎఫ్ జిల్లా కార్యదర్శులు సంజీవకుమార్, శేఖర్, బాధ్యులు జయరాములు, రఘు, ఉమాపతి, బండయ్య, నాగరాజు, శ్రీనివాసగుప్త, శ్రీధర్, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## రూప్లానాయక్‌కు నివాళులు అర్పించిన కాలవ



నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి కాలవ...

**రాయదుర్గం రూరల్, జనవరి 07 ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ సానుబూతి పరుడు, రిటైర్డ్ ఉద్యోగి ఆర్‌బి వంక గ్రామానికి చెందిన రూప్లానాయక్ ఆదివారం ఉదయం స్వర్గస్థులైయారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు ఆర్‌బివంక గ్రామానికి చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీకి సానుకూలంగా ఉన్న రూప్లానాయక్ లేని లోటు ఎన్నటికి తీరదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు ఆ కుటుంబానికి అండగా నిలుస్తుందని ఆయన తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మండల కన్వీనర్ ఎంఆర్‌ఎఫ్ హనుమంతు, హీరేహాళ్ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, తెదేపా నాయకులు జుంజిరాంపల్లి వీరేష్‌స్వామి, ఆర్‌బివంక తెదేపా నాయకులు హేమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలు పంపిణీ

**అగళి, జనవరి 7 ప్రభాతవార్త**

ఈ నెల 22వ తేదిన అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా అగళి మండల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో అయోధ్య రాముని అక్షింతలు చిత్రపటాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ బిజెపి నాయకులు వీర చిక్కప్ప మాట్లాడుతూ.. అయోధ్య ప్రతిష్టాపన రోజు అతప్పకుండా ప్రతి ఇంటిలోనూ రామమంత్రాన్ని జరిపించడంతోపాటు ప్రతి ఇంటిలోనూ దీపాలను వెలిగించాలని రాముడు అందరి వాడని, రామున్ని కొలవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజి గోవిందప్ప, లాయర్ ఉమేష్, అశోక్, రంగనాథ్, నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## గృహప్రవేశానికి హాజరైన బోయశాంతమ్మ



వైకాపా హిందూపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్ బోయశాంతమ్మకు పట్టువస్త్రాలు అందిస్తున్న ఆకుల మల్లికార్జున దంపతులు

**కొత్తచెరువు, జనవరి 07, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని ధర్మవరం రహదారిలోని ఆకుల రమాదేవి,మల్లికార్జునల నూతన గృహ ప్రవేశంకు హిందూపురం పార్లమెంట్ వైఎస్ఆర్‌సిపి ఇన్‌చార్జ్ బోయశాంతమ్మ ఆదివారం విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమెకు మాజీ జడ్పిటిసి మహాలక్ష్మి, వైఎస్ఆర్‌సిపి నాయకులు దాల్‌మిల్ సూరి, అంగడి సత్తి, వాల్మీకి శంకర్ తదితరులు ఘన స్వాగతం పలికి పుష్పగుచ్చాలు అందించారు. అనంతరం ఆకుల రమాదేవి, మల్లికార్జున దంపతులు ఆమెకు పట్టు వస్త్రాలు, పసుపుకుంకుమను అందించారు. ఈ సందర్భంగా బోయ శాంతమ్మ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తనను హిందూపురం పార్లమెంట్ ఇన్‌చార్జ్‌గా ప్రకటించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్ళి జగనన్నను మళ్ళి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. భగవాన్ సత్యసాయి బాబా ఆశీస్సులతో అన్ని వర్గాలను కలుపుకొని త్వరలోనే అన్ని ప్రాంతాలకు వెళ్ళి నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు అయ్యుబ్ ఖాన్, పెయింటర్ కేశప్ప, కృష్ణమూర్తి, ఫణీంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

## 13వ రోజుకు చేరిన మున్సిపల్ కార్మికుల సమ్మె



నిరసన వ్యక్తం చేస్తున్న మున్సిపల్ కార్మికులు దృశ్యం

**పుట్టపర్తి టౌన్, జనవరి 07, ప్రభాతవార్త**

మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారంతో 13వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మిక యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మినారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి నరసింహులు మాట్లాడుతూ, కార్మికులు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని, తమ రాష్ట్ర నాయకులు ప్రభుత్వంతో చర్చలు జరిపి విఫలమయ్యారన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, గ్రాడ్యుటీ ఇవ్వాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు గౌస్, గోవిందు, పెద్దన్న, నాగార్జున, సాయి, రామయ్య, సరోజమ్మ, నారాయణమ్మ, రామక్క, గంగమ్మ పాల్గొన్నారు.

## ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి



నిరసన వ్యక్తం చేస్తున్న జెఎసి నాయకులు

**పుట్టపర్తిటౌన్, జనవరి 07, ప్రభాతవార్త**

సర్వశిక్ష ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని ఆ ఉద్యోగుల సంఘం జిల్లా జెఎసి అధ్యక్షులు ఓబిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం 19వ రోజు సమ్మెలో భాగంగా విద్యాశాఖ సమగ్రశిక్ష కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఫెడరేషన్‌జెఎసి ఆధ్వర్యంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని పుట్టపర్తిలోని ఆర్‌డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెఎసి జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి మాట్లాడుతూ, విద్యాశాఖలో గత 20 సంవత్సరాల నుండి పని చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఇప్పటికైనా ప్రభుత్వ మొండి వైఖరిని వీడాలని, ఉద్యోగ సమస్యల పరిష్కారంకోసం ఆలోచించాలని కోరారు. ఇంతవరకు ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించాల్సి కనీస వేతన, వేతనాల పెంపు, సమాపనికి సమాన వేతనం, వేతంతో కూడిన మెడికల్ లీవ్‌లు, చైల్డ్ కేర్ లీవ్‌లు, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత ఇవేవీ కూడా కల్పించకుండా కేవలం శ్రమ దోపిడికి గురి చేస్తూ అతితక్కువ వేతనాలతో పనిచేయిస్తోందన్నారు. ఉద్యోగ భద్రత కూడా కల్పించకుండా ఉద్యోగులి న్న బెదిరించే స్థాయికి అధికారులు దిగజారారని వాపోయారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామన్న, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు చంద్రశేఖర్, నాగరాజు, ఓబులేసు, హరిప్రసాద్, భవానీ, స్రవంతి, ఈశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో సమర్థ అభ్యర్థినే గెలిపించుకోవాలి

**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), జనవరి 07, ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న తలమర్ల మారుతి రెడ్డి

రాబోవు ఎన్నికల్లో సమర్థవంతమైన అభ్యర్థినే ఎమ్మెల్యేగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని టిడిపి ఇయోజకవర్గ అధికార ప్రతినిధి తలమర్ల మూరుతి రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తిలోని సాయిఅరామంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, ప్రజలు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అప్పుడే సమర్థవంతమైన అభ్యర్థిని ఎన్నుకోగలుగుతారన్నారు. భయపడుతూ బ్రతికినంత కాలం పుట్టపర్తి అభివృద్ధి కాదని, ప్రస్తుతం పుట్టపర్తిని పాలించిన ఎమ్మెల్యే గతంలో పాలించిన మాజీఎమ్మెల్యేలు నియజోకవర్గంలో చేసిన అభివృద్ధిపనులపై శ్వేత పత్రం విడుదల చేసి ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా వారు గెలిచాక ఏం చేస్తారో ముందుగానే ప్రజలకు శ్వేత పత్రాన్ని వ్రాయించుకొని, ప్రమాణం చేయించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రస్తుతం ఉన వైసిపి, టిడిపి అభ్యర్థులపై ప్రజల్లో అసంతృప్తి భావం లేనట్లైతే మా సమూహంలో అన్ని విధాల మేధోసంపత్తికలిగినటువంటి వారిని ఎన్నుకొని వీలైతే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని పార్టీలకు అతీతంగా హెచ్చరించారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని పాలించిన ఎమ్మెల్యేలు ప్రజల్లో మనస్సులో 40 శాతం మాత్రమే పాస్ అయ్యారని, మిగిలిన 60 శాతం ప్రజలు అసంతృప్తి భావం తెలియజేస్తున్నట్లు అభిప్రాయ పడ్డారు.

## 5 మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

**లేపాక్షి, జనవరి 7 ప్రభాతవార్త**

మండలంలోని కొండూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 5 మందిని ఆదివారం అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ గోపి తెలిపారు. పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి పేకాట స్థావరంపై దాడులు జరిపి పేకాట ఆడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 5250 రూపాయలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## మండలంలో కాపు సుడిగాలి పర్యటన

-నాయకుల మద్దతు కోరుతూ అదరించాలన్న కాపు



నాయకులతో మాట్లాడుతున్న కాపు రామచంద్రారెడ్డి

**బ్రహ్మసముద్రం,శెట్టూరు జనవరి 07 ప్రభాతవార్త,**

మండలంలో కాపు రామచంద్రారెడ్డి రెండవరోజు సుడిగాలి పర్యటనలో భాగంగా వచ్చిన కాపు రామచంద్రారెడ్డికి కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. మండలంలోని బొమ్మగానిపల్లి, గొంచిరెడ్డిపల్లి, శెట్టూరు మండలం ఐదుకల్లులో కార్యకర్తలు కాపునాయకుల ఇంటికివెళ్ళి మర్యాదపూర్వకంగా కలిసి నాయకుల అభిప్రాయం తెలుసుకొన్నారు. నాసొంత నియోజక వర్గంలో నేను నాభార్య అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలియజేశారు. వైసీపిపార్టీ అవిర్భావంనుండి వైసీపి వెంట నడిచిన నాకు యంయల్ఎ టికెట్ ఇవ్వకుండా నన్ను మనస్థాపానికి గురిచేసిందని తెలియజేశారు. నా సొంత మండలం బ్రహ్మసముద్రం స్థానికంగా యంయల్ఎగా పోటీ చేస్తానని అది ఏపార్టీ అన్నది పక్కనపెట్టి మీ సొంత నియోజక వర్గం బిడ్డగా మీమద్దతు కోరుతున్నట్టు తెలిపారు అనంతరం వారి అభిప్రాయాలను కోరుతూ ముదుంకు సాగారు. ఈ కార్యక్రమంలో కాపు రామచంద్రారెడ్డి వెంట మండల జడ్‌పిటీసి ప్రభావతి, సింగల్‌విండో అధ్యక్షుడు రామాంజినేయులు, గుండి గానిపల్లి అశోక్‌రెడ్డి, రాష్ట్ర వీరశైవ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, అయ్యన్న, ఐదుకల్లు సర్పంచ్ విరూపాక్షి, ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మీప్రసాద్, ఎస్సీ సెల్ నాయకుడు దేవిపుత్రా, శివశంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇక నుంచి మా సేవలు మరింత విస్తృతం

**శెట్టూరు, జనవరి 7 ప్రభాతవార్త**



బద్దేనాయక్

శెట్టూరు మండలం మాకొడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండితుడిగా పని చేస్తున్న బద్దెనై తన సేవా కార్యక్రమాలని మరింత ముందుకు తీసుకెళ్తేందుకు ఫిబ్రవరి మాసం నుంచి ఇన్ఫినిటీ చారిటబుల్‌ట్రస్టు ఆధ్వర్యంలో విశిష్ట అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు బద్దేనాయక్ సేవా కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు ఆయన ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వచే , నెల ఫిబ్రవరి మాసం నుంచి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు విశిష్ట అవార్డు గ్రహీత ఉపాధ్యాయుడు బద్దే నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 2015 నుంచి దాదాపు 9 సంవత్సరాల నుంచి సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలియజేశారు. కళ్యానదుర్గం నియోజకవర్గంలో సొంత ప్రాంతం మమకారంతో పుట్టిన ప్రాంతానికి ఏదైనా చేయాలన్న సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేస్తున్నా అన్నారు. అలాగే తాను చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు తన మిత్రులు, శ్రేయోభిలాషులు, బంధువుల ప్రోత్సాహంతోనే చేస్తున్నా అన్నారు. వీరి ప్రోత్సాహంతో మరిన్ని కార్యక్రమాలు చేస్తా అన్నారు.

## 27వ రోజుకు చేరుకున్న అంగన్వాడీ సమ్మె



కరపత్రాలను కాల్చుతున్న అంగన్వాడీలు...

**రాయదుర్గం రూరల్, జనవరి 07 ప్రభాతవార్త:**

ప్రభుత్వం తీసుకొంటున్న నిరంకుశ కార్యాచరణను నిరోదిస్తూ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిర్వహిస్తున్న సమ్మె 27వ రోజుకు చేరుకుంది. తాము ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్న సమస్యలు న్యాయపరమైనవి కాబట్టి మా సమస్యలను పరిష్కరించేంతవరకు మేము సమ్మెను విరమించే ప్రశక్తే లేదని ఆదివారం ప్రభుత్వం నిరంకుశ దోరణిలలో భాగంగా మా పై ఎస్మా చట్టం ప్రయోగించి జివోని జారీచేసి మమ్మల్ని ఎట్టి పరిస్థితుల్లో వృత్తిలో హాజరు కావాలని మమ్మల్ని బెదిరిస్తున్న నిరంకుశ దోరణిని వెన్నక్కు తీసుకోవాలని వారు జివో కరపత్రాన్ని కాల్చివేస్తూ తమ నిరసన తెలిపారు. రాయదుర్గం మండలం అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు సమ్మెను కొనసాగిస్తున్నారు. తమ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వెంటనే పరిష్కరించాలని లేని లేనియడల మరింతగా సమ్మెను ఉదృతంగా సమ్మెను కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నాగరాజు, మల్లికార్జున, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యమత్యంగా ఉంటే విజయం మనదే

కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున...



డైరీ మరియు క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కురుబలు..

**కణేకల్లు, జనవరి 07 ప్రభాతవార్త:**

కురుబ కులస్థులంతా కలిసికట్టుగా ఉన్నప్పుడే విజయం సాధించవచ్చునని కురుబ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్‌కె.మల్లికార్జున అన్నారు. కురుబ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర డైరీ మరియు క్యాలెండర్‌ను ఆదివారం ఆత్మీయ సమావేశంలో భాగంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ఎస్‌కె.మల్లికార్జున, అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, రిటైర్ట్ జడ్జి కిష్టప్ప, రాయదుర్గం తాలుకా మాజీ సీఐ సోమశేఖర్, వడ్రహోన్నూరు సర్పంచ్ కె.అశోక్, గలగల అశోక్, ఆదిగానిపల్లి ఆంజినేయులు, రాయదుర్గం నాదల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపిఐఐసి ఛైర్మెన్‌ను కలిసిన నవిన్



**రాయదుర్గం, జనవరి 07 ప్రభాతవార్త:**

పట్టణంలోని ఏపిఐఐసి ఛైర్మెన్ మెట్టు గోవిందరెడ్డి నివాసంలో ఆదివారం వైయస్ఆర్‌సిపి యూత్ ఐకాన్ కన్వీనర్ నవిన్‌కుమార్‌రెడ్డి మెట్టు గోవిందరెడ్డిని కలిశారు. మెట్టు గోవిందరెడ్డికి సీటు ఖాయం కావడంతో ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి తోడల్లుడు హంపారెడ్డి కుమారుడు నవిన్‌కుమార్‌రెడ్డి మెట్టు గోవిందరెడ్డిని కలవడం విశేషం. ఈ సందర్భంగా పట్టణంలో చర్చనియాంశనంగా మారింది. ఈ కార్యక్రమంలో నవిన్‌కుమార్‌రెడ్డి వెంట వైయస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.2.05 లక్షలతో గోనుగుంట్ల ఆర్థికసాయం - భారీ ర్యాలీతో ఘన స్వాగతం

ధర్మవరం టౌన్, జనవరి 7 ప్రభాతవార్త

పట్టణంలోని పలువురు అభాగ్యులకు రూ.2,05 లక్షల ఆర్థిక సాయం చేసి మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ఆదుకున్నారు. ఆదివారం పట్టణంలో పర్యటించిన ఆయన 14 మంది నివాసాల వద్దకు వెళ్ళి వారిని పరామర్శించి నగదు అంద జేశారు. శివానగర్‌కు చెందిన పి.చౌడమ్మ, షేక్ మహబూబ్ బాషా, పోలా రామాంజనేయులు, కేశవనగర్‌కు చెందిన నామా రామాంజ నేయులు, వనం శ్రీనివాసులు, సంజయ్ నగర్‌కు చెందిన బాలాజీ, కెపిటి వీధికి చెందిన చెన్నంశెట్టి సుభద్రమ్మ, ప్రకాష్, లక్ష్మమ్మ, నాగుల బావివీధికి చెందిన శ్రీనివాసులు, అనంతపద్మనాభస్వామి నగర్‌కు చెందిన కార్తీక్, రమేష్, తిమ్మప్పలను పరామర్శించి వారికి రూ.15,000ల ప్రకారం ఆర్థిక సాయం చేసి బరోసా కల్పించారు. పట్టణానికి చెందిన లచ్చి ప్రమాదంలో గాయపడినందున వైద్య ఖర్చుల నిమిత్తం అతనికి రూ.10వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆర్థికసాయం అందుకున్న వారు గోనుగుంట్ల దాతృత్వాన్ని ప్రశంసించారు. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించి ఆర్థిక సాయంతో ఆదుకునే గోనుగుంట్ల అభినందనీయుడని వారు కీర్తించారు. పక్కవారి కష్టాలు తన కష్టాలుగా భావించి ఆదుకుంటున్న గోనుగుంట్ల సూర్యనారాయణ అభినందనీయులు.


అభాగ్యులకు ఆర్థికసాయం చేస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ


పట్టణంలో పర్యటిస్తున్న గోనుగుంట్ల

**భారీ ర్యాలీలో పట్టణంలోకి ప్రవేశం :** ధర్మవరం పట్టణంలోకి వస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణను భారీ బైక్ ర్యాలీతో ఆయన అభిమానులు పట్టణంలోకి తీసుకోచ్చారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు వద్దనుండి వందల వాహనాలతో నినాదాలు చేస్తూ ఆయనను స్వాగతించారు. పూల మాలలు, బొకేలు, పట్టు శాలువలతో సత్కరించారు. నేరుగా ఆయన శివానగర్‌లోని శివాలయంకు వెళ్ళి అక్కడ పూజలు నిర్వహించి బాదితుల పరామర్శకు వెళ్ళారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున గోనుగుంట్ల వర్గీయులు ఆయన వెంట నడిచారు.

# కనకదాస విగ్రహ ఆవిష్కరణ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

## - యోగి వేమారెడ్డి కళ్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు జనవరి 7 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఆత్మకూరులో కురుబల ఆరాధ్యదైవం భక్త కనకదాస విగ్రహా ఆవిష్కరణ వేడుకల్లో ఆదివారం రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,జడ్పీ చైర్మెన్ బోయ గిరిజమ్మ,మాజీ మేయర్ రాగే పరుశురాం పాల్గోన్నారు.కురుబలు సాంప్రదాయ పద్దతులైన గొరువులు,మేళా తాళాలతో ఎమ్మెల్యేలను,జడ్పీ చైర్మెన్‌లను స్వాగతం పలికారు.విగ్రహా ఆవిష్క రణ అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ భక్త కనకదాసు కురుబ కులస్తులకే కాకుండా అన్ని కులాలకు ఆదర్శవంతుడని పేర్కోన్నారు. కురుబ లు అందురూ ఐక్యమత్యం కలిసి కనకదాస విగ్రహం ఏర్పటు చేసుకోవడం శుభపరి ణామన్నారు.తర్వాత ఆత్మకూరు గ్రామ రెడ్డిసంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న వేమారెడ్డి కళ్యాణ మండపం నిర్మాణ కోసం ఎమ్మెల్యే ప్రకాష్‌రె డ్డి,జడ్పీ చైర్మెన్ గిరిజమ్మ ఇరువురు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి భూమిపూజ చేశారు.అనంతరం ఎమ్మెల్యే అధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వాటర్‌ఫిల్టర్ మిషన్‌ను ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి హేమలత,మండల యూత్ కన్వీనర్ గూలి కొండా రెడ్డి, ఆత్మకూరు వైస్ సర్పంచ్ శివారెడ్డి, మండల వైఎస్ ఆర్ నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఫణీరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, ఆవుల కొండారెడ్డి, శివశ ఒకరరెడ్డి, వాసుదేవారెడ్డి, పార్వతమ్మ, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్య కర్తలు, తదితరులు పాల్గోన్నారు.


కనకదాస విగ్రహంను ఆవిష్కరించిన ఎమ్మెల్యే


ఆత్మకూరులో వాటర్ ఫిల్టర్ మిషన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే,జడ్పీ చైర్మెన్

# 110 జీవో అమలుకు ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిలకు వినతిపత్రం

అనంతపురం అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

ఎస్కేయూనివర్సిటీలో పని చేస్తున్న అకాడమిక్ కన్సల్టెంట్‌లకు 110 జీవో అమలు చేయాలని కోరుతూ అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరా మిరెడ్డి, రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రె డ్డిలకు అకాడమిక్ కన్సల్టెంట్ల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పి ంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా యూని వర్సిటీలో 80 మందికిపైగా మేము అకాడమిక్ కన్సల్టెంట్స్‌గా గంటకు 500 రూపాయల వేతనంతో పని చేస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా వివిధ వర్సిటీలలో పని చేస్తున్న అకాడమిక్ కన్సల్టెంట్స్‌కు గంటల ప్రకారం వేతనం కూడా 110 జీవోను అమలు చేసి నెల వేతనం ఇవ్వడం జరుగు తుందని, కానీ మాకు మాత్రం ఇంత వరకు జీవోను అమలు చేయ లేదని ఎమ్మెల్యేలకు వారు విన్నవించారు. ఉన్నత విద్యను అభ్యసించి చాలి చాలని జీతాలకు పని చేస్తూ చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నా మని ఎలాగైనా మీరే మాకు న్యాయం చేయాలని ఎమ్మెల్యేలను కోరడమైందని వారు తెలిపారు. దీనికి వారు స్పందించి ప్రభుత్వంతో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యేలు అనంత వెంకట రామిరెడ్డి, తోపు దుర్తి ప్రకాష్‌రెడ్డిలు హామీ ఇచ్చి నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ హుస్సేన్, జయచంద్రారెడ్డి, వీరరాజు, శివారెడ్డి, ఆదిశేఖర్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, ముత్యాలు, సాకే రాజు, నాగేంద్ర, గురుమూర్తి, రాంప్రసాద్‌రెడ్డి, గోపాల్, వెంకట రామిరెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.


రాప్తాడు ఎమ్మెల్యేకు వినతిపత్రం అంజదేస్తున్న దృశ్యం


అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# బస్సు యత్రను అడ్డుకొనేందుకు అంగన్‌వాడీల యత్నం..!

## - భారీగా పోలీసుల మోహరింపు అడుగడుగున అడ్డగింత - పోలీసుల వైఖరిపై తీవ్రంగా మండిపడిన అంగన్‌వాడీలు - అంగన్‌వాడీలకు మద్దతునిచ్చిన సీపీఎం, టీడీపీ నాయకులు

ఉరవకొండ, జనవరి 7 ప్రభాతవార్త

ఉరవకొండ పట్టణంలో ఆదివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రను అడ్డుకునేందుకు అంగన్‌వాడీలు యత్నించారు. బస్సు యాత్రలో పాల్గొంటున్న ప్రభుత్వ పెద్దలు, ప్రజాప్రతినిధులకు వినతిపత్రం అందించి తమ గోడు వెళ్లబోసుకోవాలని అంగన్‌వాడీలు ఉదయం నుండి మధ్యాన్నం వరకు ప్రధాన రహదారిలో వేచి ఉండగా అక్కడికి సీఐ తిమ్మయ్య ఆధ్వర్యంలో భారీగా చేరుకున్న పోలీసులు వారిని అడుగడుగునా అడ్డుకున్నారు. తీరా బస్సు యాత్ర సమ్మె శిబిరం వరకు చేరుకోవడంతో ఒక్కసారిగా అంగన్‌వాడీలు అడ్డుకునేందుకు యత్నించడంతో రోఫ్ పార్టీ వారిని నిలువరించింది. దీంతో అంగన్‌వాడీలు జగన్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేయగా బస్సు యాత్రలోని నాయకులు వారిని పట్టించుకోకుండా ముందుకు కదిలారు. దీంతో వారిని వెంబడించడానికి అంగన్‌వాడీలు విఫలయత్నం చేశారు. అంగన్‌వాడీల ఆందోళనకు సీపీఎం నాయకులు రంగారెడ్డి, టీడీపీ నాయకులు గోవిందు, చాబాల ఎర్రిస్వామి, కుమారస్వామి తదితరులు మద్దతుగా నిలిచారు. అంగన్‌వాడీలు మాట్లాడుతూ ప్రభుత్వం నియంతృత్వ పోకడలు విడనాడి తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



సామాజిక సాధికార బస్సు యాత్రను అడ్డుకొనేందుకు యత్నిస్తున్న అంగన్‌వాడీలు

# సర్వేల ఫలితం..పెద్దారెడ్డికే పట్టం..!

**( మొదటి పేజీ తరువాయి )** కలిసి వచ్చే అంశంగా వైసీపీ నాయకులు భావిస్తున్నారు. తమ నాయకునికి రానున్న ఎన్నికల్లో సుమారు 3 వేల నుంచి 5 వేల ఓట్ల ఆధిక్యత రానుందని ఆ పార్టీ నాయకులు లెక్కలు వేస్తున్నారు.

**ః అంచనాలు ఇలా..!** ః 35,997 మంది ఓటర్లున్న పెద్దవడుగూరు మండలంలో వైసీపీ ఏర్పడినప్పటి నుంచి ఆధిక్యతను సాధిస్తూనే ఉంది. 2014లో 1,662 ఓట్లు, 2019లో 6,209 ఓట్ల ఆధిక్యతను వైసీపీ సాధించింది. 2024 లోనూ 5,300 ఆధిక్యతను ఆ పార్టీ సాధించనుందని వైసీపీ నాయకులు అంచనాలు వేస్తున్నారు. రెడ్డి సామాజిక వర్గ ప్రాబల్యం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రైతులను భారీగా ఆదుకున్న పంటల బీమా, నాలుగేళ్ల పాటు ఆదుకున్న కాలువ నీరు వంటి అంశాలు ఈ మండలంలో వైసీపీకి ఆశాజనకంగా మారాయి. ద్వితీయ శ్రేణి నాయకులు ఐక్యతగా కృషి చేస్తే గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీని అందుకోవచ్చని ఆ పార్టీ కార్యకర్తలు భావిస్తున్నారు. ఈ మండలంలో కొండుపల్లి, తెలికి, అవులాంపల్లి, చిన్నవడుగూరు, నాగలాపురం, వీరన్నపల్లి, చిత్రచేడు, మొలకతాళ్ల ప్రాంతాలు టీడీపీకి స్వల్ప ఆధిక్యతను, మిగిలిన 27 ప్రాంతాల్లో వైసీపీకే ఆధిక్యత రానుందని కొన్ని సర్వేలు చెబుతున్నట్లు సమాచారం.

ః45,727 మంది ఓటర్లున్న యాడికి మండలంలో 2014లో టీడీపీకి 2,082 ఓట్లు, 2019లో వైసీపీకి 2,642 ఓట్లు ఆధిక్యత రాగా రానున్న ఎన్నికల్లో 2,700 ఓట్ల ఆధిక్యత రానుందని వైసీపీ నాయకులు అంచనాలు వేస్తున్నారు. గత నాలుగేళ్లుగా ప్రత్యర్థి పార్టీకి దిశానిర్దేశం చేసే మండల స్థాయి నాయకుడు లేకపోవడం, ఆర్థిక బలం ఉండి ఈ మధ్య కాలంలో తెరమీదకు వచ్చిన నాయకుడు వివిధ సేవా కార్యక్రమాలు, హంగామా విస్తృతం చేసినప్పటికీ రాజకీయ అంచనాలు వేయడంలో ఇంకా ఆరితేరకపోవడం, వార్డు సభ్యుని ఎన్నికల్లోనే చతికిలపడటం వంటి అంశాలు వైసీపీకి కలిసి వచ్చే అంశాలు. వైసీపీ మండల స్థాయి నాయకుల్లో ఓ నాయకునికున్న అతి విశ్వాసం, పార్టీ ఫిరాయింపుల పుకార్లు, మరో నాయకునికి కార్యకర్తలు, గ్రామస్థాయి నాయకుల్లో ఉన్న తీవ్ర వ్యతిరేకత, ఇంకో నాయకుని అనుచరులు ఆ పార్టీ వైపు....అతనొక్కడే ఇటువైపు అనే విమర్శలను దూరం చేసు కోగలిగితే ఈ మూడు నెలల కాలంలో పార్టీ మరింత పుంజుకోనుందనే వాదనలు ఆ పార్టీ కార్యకర్తల నుంచి వినిపిస్తున్నాయి. చందన, కోనుప్పలపాడు, వెంగన్నపల్లి, రాయలచెరువు, పుప్పాల, గుడిపాడు గ్రామాల్లో టీడీపీ బలం పుంజుకుందని, ఇతర ప్రాంతాల్లో వైసీపీ బలంగా ఉందని కొన్ని సర్వేలు చెబుతుండటం విశేషం.

ః 26,982 మంది ఓటర్లున్న పెద్దపప్పూరు మండలంలో 2014లో టీడీపీకి 3,639 ఓట్లు, 2019లో వైసీపీకి 295 ఓట్లు మెజారిటీ రాగా రానున్న ఎన్నికల్లో టీడీపీకి 1,100 ఓట్లు ఆధిక్యత రానున్నట్లు తెలుస్తోంది.

అమ్మళ్లదిన్నె, ధర్మాపు రం, జూటూరు, నామనా కంపల్లి, వసలూరు, సోమన పల్లి, పెద్దపప్పూరు తదితర గ్రామాల్లో టీడీపీ భారీగా పుంజుకుందని సర్వే నివేదికలు చెబుతున్నట్లు సమా చారం. ఇక్కడ ఇసుక విక్రయాల్లో ద్వితీయశ్రేణి నాయకుల్లో తలెత్తిన విభేధాలు, వారి మధ్య తలెత్తిన ఆధిపత్య పోరు, కమ్మ సామాజిక వర్గ ఓట ర్లు వైసీపీకి ప్రతికూల అంశాలుగా మారాయనే వాదనలు వినిపిస్తున్నాయి.


విస్తృత స్థాయి సమావేశంలో పట్టణ నేతలతో ఎమ్మెల్యే పెద్దారెడ్డి.

ః49,150 మంది ఓటర్లున్న తాడిపత్రి రూరల్‌లో 2014లో టీడీపీకి 5,930 ఓట్లు, 2019లో వైసీపీకి 54 ఓట్లు మెజారిటీ రాగా రానున్న ఎన్నికల్లో టీడీపీకి 2,900 ఓట్ల ఆధిక్యత రానున్నట్లు తెలుస్తోంది. గన్నెవారిపల్లి,పెద్దపొలమడ, చిన్నపొలమడ, చుక్కలూరు, యర్రగుంటపల్లి, తేరన్నపల్లి, యర్రగుంటపల్లి, కోమలి, కొండేపల్లి, చల్లవారిపల్లి, ఆలూరు, హుసేనాపురం వంటి ప్రాంతాల్లో టీడీపీ బలంగా ఉండటంతో ఈ మండ లం లో టీడీపీకే మెజారిటీ వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఓ మండల స్థాయి నాయకునికే పూర్తిగా పట్టం కట్టడంతో వైసీపీకి పూడ్చుకోలేని స్థాయిలో నష్టం వాటిల్లిందనే వాదనలు వినిపిస్తున్నాయి.

ః85,569 మంది ఓటర్లున్న తాడిపత్రి పురపాలకం పరిధిలో 2014లో టీడీపీకి 11,153 ఓట్లు, 2019లో టీడీపీకి 1,585 ఓట్లు మెజారిటీ రాగా 2024 ఎన్నికల్లో వైసీపీకి 1,200 ఓట్ల ఆధిక్యత వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. పట్టణంలోని వైసీపీ ద్వితీయ శ్రేణి నాయకుల ఆధిపత్య పోరు, వెన్నుపోటు రాజకీయాలు దూరం చేసి వారిని సమన్వయం చేస్తే మరింత మెజారిటీ పెరిగే అవకాశాలున్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పోలింగ్ కేంద్రాల వారీగా పరిశీలిస్తే చర్చిస్కూలు,చేనేత కాలనీ, ఇందిరా ప్రియదర్శిని కమ్యూనిటీ హాలు,రెడ్డివారి పాళెం, పోతకోట, సాయిసిద్ధార్థ, వాసవీ విద్యానికేతన్, జింకావారి వీధి, మున్సిపల్ హైస్కూల్, ప్రభుత్వ జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలు,ట్రిబుల్ ఎస్ ఆర్ఎమ్ పరిధిలోని ప్రాంతాల్లో మినహా ఇతర ప్రాంతాల్లో వైసీపీ బలం పుంజుకుందని కొన్ని సర్వేలు చెబుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# అభివృద్ధి సంక్షేమాన్ని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో పరుగులు

## - రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో గుండుమల ఆధ్వరక్యంలో తెలుగుదేశం జెండా ఎగురవేస్తాం - టిడిపి నాయకులు, కార్యకర్తలు

అగళి, జనవరి 7 ప్రభాతవార్త

గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మడకశిర నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ అసెంబ్లీ బిసి వెల్ఫేర్ కమిటీ చైర్మన్‌గా యాట్రిక్ ఎమ్మెల్సీగా జిల్లా పరిషత్ చైర్మన్‌గా, రాష్ట్ర టిడిపి ఆర్గనైజింగ్ సెక్రెటరీగా వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ అధి.కారంలో ఉన్నప్పుడు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమాన్ని పరుగులు పెట్టించారని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. పార్టీ ఓడిపోయినప్పుడు కూడా ఎల్లప్పుడూ ప్రజల మధ్య ఉంటూ ప్రజల సమస్యలను అర్థరాత్రి అయినా పరిష్కరించారని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గుండుమల తిప్పే స్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవే స్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకుర్తలు అంటున్నానరు. ఎన్నో ఏళ్లుగా మడకశిర నియోజకవర్గానికి హైవే రోడ్డు వస్తుంది, వస్తుందని కాలయాపన జరిగిందని, గుండుమల పట్టుబట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు హైవే రోడ్డును అమరావతి నుంచి కొడికొండ, కొడికొండ నుంచి మడకశిర, అగళి మీదుగా కర్ణాటక రాష్ట్రం శిర హైవే రోడ్డుకు కలిపారు. మడకశిర నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రొళ్ల, గుడిబండ, గుండుమలలో మూడు రెసిడెన్షియల్ కాలేజీలు, హాస్టళ్లను మంజూరు చేయించిన ఘనత గుండుమలదని, నియోజకవర్గంలో గుండె ఆపరేషన్లు సర్జన్లు పెద్దపెద్ద రోగాలకు చికిత్స చేయించుకునే శక్తి పేద రోగులకు ఉండదని వారు ఖర్చు పెట్టిన డబ్బును దాదాపు 50 కోట్ల రూపాయల సీఎం రిలీ ఫ్‌ను అలాంటి వారికి తెచ్చి పంచారని నియోజక వర్గంలో పేదలకు సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్‌తోఫాలను అందించారని, ప్రతి గ్రామానికి సిమెం ట్‌రో డ్లు వేయించారని, చెరువుల మరమ్మత్తు వేయించారని, వాటర్ షెడ్ల ద్వారా చెక్ డ్యాంలను వందలాది ఫ్వారం పాండ్లను నిర్మించి భూ గర్భ జలాలను అభివృద్ధి చేశారని, అత్యధిక శాతం నియోజకవర్గంలో రుణమాఫీ జరిగి ందని, చంద్రన్న పెళ్లికానుకను పేదలకు అందించారని, డ్వాక్రా పేద మహి ళలకు పసుపుకుంకుమ ద్వారా ఒక్కో మహిళకు 20వేలు పంపిణీ చేయిం చారని, పెద్ద ఎత్తున పంట నష్టపోయిన రైతులకు ఇన్‌ఫుట్ సబ్సిడిని అంది ంచే విధంగా చర్యలు తీసుకున్నారని ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ, వైశ్య, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద యువతకు విరివిగా సబ్సిడి రుణాలను ఇప్పించి వారు సొంతంగా బ్రతుకునే విధంగా చర్యలు చేపట్టారని, కృష్ణ జలాలను హంద్రీనీవా కాలువ ద్వారా మడకశిర చెరువుకు రప్పించిన ఘనత తిప్పే స్వామిదని, అటు అభివృద్ధి, ఇటు సంక్షేమాన్ని నియోజకవర్గంలో పరు గులు పెట్టించారని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కార్యకర్తలా ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించారని, 24 అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో గుం దుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురుతుందని సామాన్య ప్రజలు, నాయకులు కార్యకర్తలు అంటున్నారు. ముఖ్యమంత్రి జగన్‌ది విధ్వంస పాలన అని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజనరీ ఉన్న నాయకుడని చంద్రబాబు హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి జరిగిందని అందుకే తెలుగుదేశం-జనసేన పార్టీ కలిసి జెండా ఎగురవేస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# గ్రామ పంచాయతీల్లో పర్యటించండి - బాలయ్యను కోరిన తెలుగుతమ్ముళ్లు

హిందూపురం, జనవరి 7 ప్రభాతవార్త

నాలుగు రోజుల హిందూపురం పర్యటన నిమిత్తం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదివారం మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. టిడిపికి చెందిన మైనార్టీ నాయకులు దాదు సోదరి వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు బాలయ్యతో సమావేశమయ్యారు. వైసిపికి చెందిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హిందూపురం నియోజకవర్గంలో పంచాయతీల వారి పర్యటనలు సోమవారం నుండి చేస్తున్నారని ఎమ్మెల్యేకు వివరించారు. మీరు కూడా ప్రతి పంచాయతీకి వెళ్లి టిడిపి కార్య కర్తలతో సమావేశం అయితే బాగుంటుం దని బాలయ్యను కోరారు. అందుకు ఆయన అంగీకరిస్తూ తదు పరి పర్యట నలో వెళదామని అన్నట్లు తెలిసింది. మున్సి పాలిటీలో అభివృద్ధి నోచుకోని సమస్యలు, ఇతర అంశా లపై కౌన్సిల్ విపక్ష నేత డిఇ రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కౌన్సిలర్లు ఎమ్మెల్యేకు వివరించారు. ప్రధానమైన రోడ్డు విస్తరణ నిధులు లేక ఆగిపోయిందని చెప్పగా మరో మూడు నెలల్లో మన ప్రభుత్వం అధికారం లోకి రాగానే పూర్తి చేద్దామని బాలయ్య భరోసా ఇచ్చినట్లు తెలిసింది. కార్యక్రమాల్లో అంబికా లక్ష్మినారాయణ, కొల్లక ంట అంజనప్ప, బేవన హళ్లి ఆనంద్, చంద్రమో హన్ యాదవ్, ఎమ్మెల్యే రాజకీయ కార్యదర్శి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.


బాలయ్యకు పుష్పగుచ్చం అందచేస్తున్న అంజనప్ప


ఎమ్మెల్యేతో చర్చిస్తున్న కౌన్సిలర్లు

# ఎన్నికల్లో నాకు మద్దతు ఇవ్వండి - నాయకులను కోరిన ఎంపి అభ్యర్థి

హిందూపురం, జనవరి 7 ప్రభాతవార్త

హిందూపురం వైసిపి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు మద్దతు ఇవ్వాలని ఆదివారం విస్తృతంగా పర్యటించి నాయకుల నివాసాలకు వెళ్లి శాంతమ్మ అభ్యర్ధించారు. మండలంలోని చౌలూరు వెళ్లి దివంగత రామకృష్ణారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన సోదరి మధుమతిరెడ్డి నివాసానికి వెళ్లి సమావేశమయ్యారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఆ తరువాత హిందూపురం పట్టణంలోని ముదిరెడ్డిపల్లిలోని సీనియర్ మున్సిపల్‌కౌన్సిలర్ మద్దెన జయప్ప నివాసానికి సాయంత్రం వెళ్లా రు. అక్కడ వచ్చిన వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, పరిశీలకులు రెడ్డి ఈశ్వర్‌రెడ్డి, తది తర నాయకులతో సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా జయప్ప సతీమణి పద్మావతమ్మ సాంప్రదాయ రీతిలో శాంతమ్మకు పసుపు, కుంకుమ పట్టుచీర అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఆ తరువాత ముతవల్లి సిద్దికొసేట్ నివాసానికి వెళ్లారు. ఈ కార్యక్రమ ంలో జిల్లా వైసిపి యువజన అధ్యక్షులు వాల్మీ కి లోకేష్, రాజేష్‌యాదవ్, రమేష్, లతీఫ్‌సేట్, ఫైరోజ్‌అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.


పుష్పగుచ్చం అందచేస్తున్న జయప్ప


సిద్దికొసేట్ నివాసంలో ఎంపి అభ్యర్థి శాంతమ్మ

# విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత జగన్‌దే..!

**( మొదటి పేజీ తరువాయి )** బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు రాజ్యాంగ పదవులతోపాటు నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యతనిచ్చి వారి అభ్యున్నతికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, సామాజిక ఉద్యమకారులు జ్యోతిరావుపూలే, దివంగత మాజీ సీయం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి వారసత్వాన్ని పునికిపుచ్చుకొని వారి ఆశయాలను జగన్ నెరవేరుస్తున్నారని కొనియాడారు. జగన్ ప్రభుత్వంలో మంచి జరిగిందని తమ జీవితాలు మెరుగుపడ్డాయని భావిస్తే వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపర్చి ఆయన్ను మరొకమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ యం.నరసింహులు, కరణం పుష్పావతి, పెద్దన్న, దేవిబాయి, మార్కెట్ యార్డు చైర్మెన్ బోయ సుశీలమ్మ, జెడ్పీటీసీలు ఏ.సి.పార్వతమ్మ, హనుమంతు, వైసీపీ మైనార్టీ, బీసీ, పంచాయతీరాజ్ విభాగాల అధ్యక్షులు సైఫులా బెన్, సి.పి.వీరన్న, యం.బసవరాజు, బెస్త, ఎంబీసీ, కురుబ, బోయ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు కె.వి.రమణ, జోగి వెంకటేష్, కె.గోవిందు, దేద్దేకుంట రామాంజినేయులు, వైసీపీ పట్టణ అధ్యక్షులు ఏ.సి.ఎర్రిస్వామి, మండల సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య


మాజీ మంత్రి శం కర్‌నారాయణ


జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ


వైసీపీ జిల్లా అధ్య క్షుడు పైలా నరసింహయ్య


టీడీపీ బోర్డు సభ్యుడు అశ్వర్థనాయక్

**చంద్రబాబు అన్నివర్గాలను మోసం చేశారు :** చంద్రబాబు నాయుడు అన్నివర్గాల ప్రజలను నమ్మించి మోసం చేశారని ఆయన 600 హామీలిచ్చి ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల సయయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచారని కర్నూల్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ అన్నారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ నాడు 600 హామీలిచ్చి మోసం చేసిన చంద్రబాబు నేడు 6 హామీలతో మీముందుకు వస్తున్నారని వాటిని నమ్మవద్దన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు జరుగనన్ని సంక్షేమ పథకాలు నేడు రాష్ట్రంలో అమలు జరుగుతున్నాయని జగన్ విద్య, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. జగన్ పాలనలో ప్రతి కుటుంబానికి లక్ష రూపాయల నుండి 10 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. జగన్ పాలన కొనసాగితే నాలాంటి వారెందరో రాజకీయాల్లో ఎదగగలుగుతారన్నారు.

**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యం :** రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతి జగన్‌తోనే సాధ్యమని అనంతపురం పార్లమెంటు సభ్యుడు తలారి రంగయ్య అన్నారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జగన్ బీసీ సామాజికవర్గాలకు చెందిన వారినే అనంతపురం, హిందూపురం పార్లమెంటు సమన్వయకర్తలుగా నియమించి వచ్చే ఎన్నికల్లో వారినే అభ్యర్థులు నిలుపుతున్నారని తనకు కళ్యాణదుర్గం నుండి ఎమ్మెల్యే స్థానానికి అవకాశం ఇస్తున్నారన్నారు. జగన్ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల దోపడి లేదని సంక్షేమ ఫలాలన్ని పారదర్శకంగా లబ్దిదారులకు నేరుగా అందుతున్నాయన్నారు. మాయమాటలు చెప్పి మోసం చేసే వారిని ఆదరిస్తారో అందరి అభ్యున్నతిని కోరుకునే వైఎస్సార్ సీపీ వెంట ఉంటారో తేల్చుకోవాలన్నారు.

**బలహీనవర్గాలను బలమైన వర్గాలుగా చేశారు :** రాష్ట్రంలోని బలహీనవర్గాలను ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నేడు బలమైన వర్గాలుగా మార్చారని మాజీ మంత్రి శంకర్‌నారాయణ అన్నారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ బీసీ కురుబ వర్గానికి చెందిన తనను ఎమ్మెల్యే, మంత్రిని చేసి నేడు అనంతపురం పార్లమెంటు సమన్వయకర్తగా నియమించి ప్రోత్సహించారన్నారు. బీసీలను జగన్ గుండెల్లో పెట్టుకొని ప్రోత్సహిస్తున్నారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు నామినేషన్ వేయడానికే భయపడే పరిస్థితులు నేడు నెలకొన్నాయన్నారు.

**సామాజిక సాధికారతకు నిలువెత్తు నిదర్శనం జగన్ :** రాష్ట్రంలో సామాజిక సాధికారతకు జగన్ నిలువెత్తు నిదర్శంగా నిలుస్తున్నారని జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. రుణమాఫీల పేరుతో చంద్రబాబు మహిళలను మోసం చేస్తే ఆయన లక్షాదికారులను చేస్తున్నారన్నారు. బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికలల్లో 600 అబద్దాలు చెప్పి నట్టేట ముంచారన్నారు. ఇప్పుడు ఎలాగైనా గెలవాలని జగన్‌పై కుట్రలు పన్నుతున్నారని వాపోయారు. జగన్ బీసీలను బ్యాక్‌వర్డ్ క్లాసుగా కాకుండా బ్యాక్ బోన్‌గా చేస్తున్నారన్నారు.


సభకు హాజరైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు చెందిన ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు

**గెలిచినా, ఓడినా విశ్వేశ్వరరెడ్డి జనంతోనే ఉన్నారు :** గెలిచినా, ఓడినా వై.విశ్వేశ్వరరెడ్డి జనంలోనే ఉన్నారని వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ జగన్‌రెడ్డి పిలుపుతో ఉరవకొండ నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పదవులు ఇచ్చారన్నారు. స్థానిక ఎమ్మెల్యే కేశవ్ గెలిచి కూడా నియోజకవర్గానికి అత్తారింటికి వచ్చినట్లు వచ్చిపోతున్నారని అలాంటి వ్యక్తి కావాలో ప్రజల మనిషి విశ్వేశ్వరరెడ్డి కావాలో జనం తేల్చుకోవాలన్నారు. విశ్వేశ్వరరెడ్డికు ఒక్క అవకాశం ఇవ్వాలని గడిచిన 40 సంవత్సరాల కాలంలో జరుగని అభివృద్ధిని చేసి చూపే బాధ్యత తాము చూసుకుంటామన్నారు.

**టీడీపీ, వైసీపీ పాలనను బేరీజు వేసుకొని ఓటు వేయండి :** గత టీడీపీ పాలన ప్రస్తుత వైసీపీ పాలనను బేరీజు వేసుకొని వచ్చే ఎన్నికల్లో ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య అన్నారు. సభలో ఆయన మాట్లాడుతూ ఉరవకొండతో కలిపి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి జగన్‌కు గిఫ్ట్ ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన జగన్‌పై రాసిన పలు పాటలు, నినాదాలు చేస్తూ జనంలో ఉత్సాహాన్ని నింపే ప్రయత్నం చేశారు.

**చీకటి పడుతుండటంతో అర్థాంతరంగా ముగిసిన సభ :** సామాజిక సాధికార బస్సు యాత్ర చీకటి పడుతుండటంతో అర్థాంతరంగా ముగించాల్సి వచ్చింది. సభ నిర్ణీత సమయం కంటే దాదాపు రెండు గంటలు ఆలస్యంగా ప్రారంభం కావడంతో ఈ పరిస్థితి నెలకొంది. సభకు వేల సంఖ్యలో జనం తరలిరాగా మాట్లాడాల్సి వక్తలు ఇంకా మిగిలి ఉండగానే చీకటిపడి మహిళలు లేచి పోతుండటంతో తుది పలుకులతో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి సభను ముగుస్తున్నామని ప్రకటించారు. అంతకు సత్యం కన్వెన్షన్ హాల్‌లో నియోజకర్గంలోని పార్టీ ముఖ్య నాయకులతో ముఖాముఖి జరిగింది. ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి జరిగిన బస్సు ర్యాలీలో ముఖ్య అతిధులను క్రేన్ సాయంతో గజమాలతో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిధులు రాజ్యాంగ నిర్మాత బి.ఆర్.అంబేద్కర్, దివంగత మాజీ సీయం వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.